# కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్



విశాఖపట్నం, జననేత న్యూస్: విశాఖ కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను జేసీకి వివరించగా, వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, రిపీటెడ్ అర్జీలపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.